మ. రా. రా. ౧౨ గాంధీ

Reg: No: M: సంIIరం. చందా 3—0—0

# స్వతంత్రరైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును.

సంపాదకుడు:— కేశిరెడ్డి శేషురెడ్డి.

సంపుటము ౧ ౧౯౩౧ అక్టోబరు తే ౩౦ ది శుక్రవారము. సంచిక ౫

## వ్యాఖ్యలు.

### ఆంధ్ర రాష్ట్ర జమీందారీ రైతుసంఘము

ఏ మహాసీయులో లోక సంగ్రహణార్థము పూర్వ కాలమున స్వార్థత్యాగులయి సన్యాసులయి కొన్ని పరిశేశములను నిలయములుగ జేసికొని దేశహితైక పరిబోధము గావించుచుండి నందున వారి నిలయములు జనాకర్షణీయములయి పీఠములవ బరుచు ప్రఖ్యాతి వహించుచుండినవి. పీఠ స్థాపకులు పరమపదించిన వెనుక వారి స్థానములను స్వార్థపరులాక్రమించి దేశమును పీడించినను పూర్వ గౌరవమును పాటించు పౌరులు వారికి మర్యాదలు చేయుట మనమెరుగుదుము. ఆంధ్రదేశములో నేడు కాంగ్రెసు మహాసభ ప్రవాహ(సందర్భమున) నూరుపేరు లేని సంఘములు బయలుదేరుచున్నవి. వానికి సభ్యులుండరు. కార్యవర్గముండదు, అధ్యక్షుడసలే యుండడు. ఎవడో ఒక వ్యక్తి కార్యదర్శి యని పత్రికలలో తన పేరును ప్రచురించుకొను చుండును. మా ఆంధ్ర జమీందారీ రయితు సంఘ కార్యదర్శి గారగు శ్రీ మందేశ్వర శర్మ గారి రైతుకు చెందిన వారా? లేక సహజముగా నొక సంఘముండి దానికి నిర్మాణముండి, సభ్యులుండి, జీవించి యున్నదా? దనికి అధ్యక్షు లెవరో కార్య నిర్వాహకులెవరో ఎన్నిక లెప్పుడెచట జరిగినవో ఏంకేరత్నా కార్యదర్శి పదవి లభ్యపడినదో వివరములు శ్రీ మందేశ్వర శర్మ గారు గానీ ఇతరులు గానీ పత్రికా ముఖమున వెలువరించిన వారు శ్రీ జవహర్ లాలుగారి కివ్రాసిన కథా వృత్తాంతము తరువాత వివరింపబడును.

—

### నెల్లూరు జిల్లా కాంగ్రెసు సంఘము

మన జిల్లా కాంగ్రెసు సంఘము వారు నెల్లూరులో సమావేశము కొరకై ఎన్నికలు జరిపినది మొదలు కీర్తి హానులయి యున్నారు. శ్రీ బొమ్మా శేషురెడ్డి గారి అధిపత్యమును నిరసించి విశ్వాస రాహిత్య తీర్మానమును అభిలపించుచు శ్రీ రెడ్డి గారిని పద భ్రష్టుల జేసినంతవరకు ఏక దీక్షా కంకణులయిన మహాసీయులు నేడు మచ్చుకయినను గాన బడుట లేదు. కాంగ్రెసు ఆఫీసు నకు గట్టి తాళములే వేయబడి యున్నవి.

... ... ...

కాంగ్రెసు సంఘము వయిన పౌరులకు గల అభిమానముచేత ఊరు పేరు లేని వ్యక్తులు జవాబుదారీ పదవులనందినను, పరపతికి భంగము గాకుండ సంఘపు గౌరవమును గాపాడిరి, గానీ జవాబుదారీ లేని నాయకులు అవకాశమునుగ గొని ఊరంత కాంగ్రెసు పేరట అప్పులు చేసి జవాబు చెప్పకుండా పోవుటచేత సంఘమునకు కళంకము గలుగుచున్నది. త్వరలో కాంగ్రెసువారు సమావేశమయి యీ కళంకము దిద్దుటకు తగు మార్గములవన్వేషింతురుగాక.

# వార్తలు.

### బానిస వ్యాపారస్థులకు మరణ శిక్ష.

ప్రపంచములో కంటె 4,000,000 బానిసలు కలరు. సగమునకు పైగా అబిసీనియాలో నున్నారని తెలిసినది. అబిసీనియా దేశపు రాజు టఫారీ గారు తన దేశములో బానిసత్వము నిర్మూలింప తీర్మానించుకొని, దేశములో తీవ్ర శాసనము నుపయోగించుచున్నారు. బానిస వ్యాపారము చేయువారికి మరణదండన విధింతునని ప్రకటించిరి.

◆ ◆ ◆

### చీనా దేశములో కసరత్తు ఖానా

హాంగ్ హే సమీపమున 10 యకరముల భూమిని చీనా జాతీయ వ్యాయామ సంఘ నిర్మాణమునకుగా కొనబడినది. చీనా వారు ప్రసిద్ధిగాంచిన ముష్టి యుద్ధము, దేశమంతటను పునరుద్ధరింపబడును. ఇది జపాను వారి జూ-జిట్సూ ముష్టి యుద్ధమునకన్న నుత్తమమైనది

◆ ◆ ◆

### కెంపులకు పోరాటము,

ఆఫ్రికా దేశములో నామకాలాండు ప్రదేశము కెంపులకు ప్రసిద్ధికెక్కినది. దక్షిణాఫ్రికాలో కెంపుల చోరీ వర్తకము ప్రబలిపోయినది. దొరతనమువారెంత జాగ్రత్తగా కాపలా ఉంచినను, దొంగపోవు మార్గము కనుపించుటలేదు. మిషీ గన్నులుగాని, ఆయుధభటులుగాని, సర్చి లయిట్లుగాని, నిష్ఫలము లగుచున్నవి. పనివాండ్లు తమ నిర్ణీత కాలము వెలుపలకు పోకుండ కఠినమయిన కట్టుబాట్లు చేయబడినను వారు స్వేచ్ఛవచ్చిన తర్వాత త్వరలో ధనాఢ్యులగుచున్నారు. పనిచేయు కాలములో నట నట పూడ్చిపెట్టి, దాచివచ్చినవను కెంపులను మింగి బయట వత్తురట. స్వేచ్ఛవచ్చిన కొలంది కాలమునకే మోటారుకొనుట, బంగళాలు కట్టుట, ఇతర చిహ్నములు కన్పడుచున్నవి. వేయేల దొంగతనము వారి అంచనాలో మూడవ భాగముకూడా దొరతనము వారికి లభ్యపడుటలేదు.

◆ ◆ ◆

### మహమ్మదాలీగారి సమాధి.

మహమ్మదాలీగారి సమాధి విచిత్రమైనది. మహమ్మదాలీ లండనులో కాలధర్మము నందెను జరూసలెములోని పవిత్రమగు స్థలము నందు మహమ్మదాలీగారిని సమాధిచేయ వలయునని జెరూసలేములో మహమ్మదాలీగారి శవము వచ్చుటకు 10 రోజులకు ముందే ముఫ్తీగారిచే ఆహ్వానింపబడెను. ఈ 10 రోజులలో ముసల్మానుల ఉత్సాహము మితిమీరిపోవు అత్యాశ్చర్యకరమగు పనులు చేయించినది. సమాధికి మతస్థుల పవిత్రమగు క్షేమ యనునంతోక నిరుపమానమయిన గదిని ఏర్పాటుచేసిరి. అత్యద్భుతశక్తి సామర్థ్యములుగల చిత్రకారులు తమ సేవలను సమర్పించిరి. కేవలంబగన్పను ఉత్తమోత్తములగు పనివాండ్రచేత పనిగావింపబడెను. జరిగిన పని చూచిన నమ్మదగినదిగా లేక అత్యాశ్చర్యకరమైనది. ఆ గదిని చలవరాతితో కట్టి, చిత్రింపబడెను. హారము నుండి బ్రహ్మాండమైన ద్వారము తెరువబడినది. దానిలోపు విచిత్ర రేఖలతో రాగితో చుట్టును కట్టబడినది. ఖాళీగా నుండిన గోడలో రెండు అరబీయా పద్ధతి ననుసరించిన అందమయిన కిటికీ మర్చబడెను. ఒక తట్టు పలస్తీను దేశమునుండి వచ్చిన చిత్రకారులు శాసనములు వ్రాసిన ప్రశ్నల స్తంభములనున్న స్వర్ణములో చెక్కిరి. ఇందుకు తగిన దీపములను, రత్న కంబళములును మసీదులలో ఎక్కువ విలువగల వానిని తెప్పించిరి.

ఈ సమాధి పరిపూర్ణమయి, నిష్కళంకమయి, శాంతిప్రదమై గనున్నది. ఈ పనికి ముసల్మాను సమాజము వారు పూనుకొని 10 దినములలో పూర్తిచేసిరి.

◆ ◆ ◆

కలకత్తా కార్పొరేషను వారు దోమల బాధ నివారణార్థము రు 1,20,000 ఖర్చుపెట్ట దలచిరి. ఇందుకుగా ఇంతకు పూర్వమే రు 80,000 యీ సంవత్సరము ఎత్తివుంచబడియుండుటచేత పని ప్రారంభమగును.

◆ ◆ ◆

ఇండియన్ సాండు హర్స్టు కాలేజి డేరాడూనులో స్థాపింపబడునని తెలియవచ్చుచున్నది.

◆ ◆ ◆

### విచిత్రమయిన బహుమతులు.

ఈ రోజులలో విచిత్రమయిన బహుమతులొసగబడుచున్నవి. పోర్చుగల్ దేశములో మురికి గుడ్డల చక్కగా శుభ్రము చేసినందుకొక చాకలి స్త్రీకి బహుమతి యొసగబడినది. ఈ చాకలి మనిషి 70 సంవత్సరములు లిస్బన్ పట్నములో మురికి గుడ్డలు ఉతికి పారుచు నీటిలో ఉతుకుచుండినది. ఇంకొక చిత్రము హంగేరీ దేశములో కెస్కిమెట్టు అను నొక పట్నములో నొక

...వానికి బిడ్డ పుట్టినందుకు గొప్ప బహుమానము ఇయ్యబడెను. అప్పుడు జనసంఖ్య 79,999 గా నుండునప్పుడు 8,000 వ బిడ్డకు బహుమతి నొసగుటకు అధికారులు నిశ్చయించుకొనిరి. కొంతకాలము జననములు లేక సెప్టంబరు నె 1వ ది క్రొత్తబిడ్డ ఒక బీదవానికి పుట్టెను. ఆ బిడ్డకు కట్నములున్నూ, వాని తల్లికి వేనకు వేలు సన్మానములు తెయూరివారు పంపిరి.

◆ ◆ ◆

చికాగో నగరములో ఉపాధ్యాయుల స్థితి.

ఇండియాలోని ఉపాధ్యాయులకన్న చీకాగోలోని ఉపాధ్యాయుల గతి చాల దుర్భరముగనున్నది. అచ్చట తిన్నని జీతము సమస్యగాను. ఏప్రెలునుంచి జీతము ఇచ్చుటలేదు. దిన బత్యము జరుగని వారికి జీతపు బిల్లులు ఇచ్చిన పక్షమున పూగు వర్తకులు చిల్లర సామానులు ఇచ్చి కాలము జరుపుచున్నారట ఇంతవరకు విద్యా సంఘపు నౌకరులకు 2,460,000 పౌనులు గా రటు రావలయునట.

◆ ◆ ◆

చీనాకును జపానుకును జరుగు సంగ్రామ ప్రారంభమున చీనాదేశపు అధ్యక్షుడు సైన్యముయొక్క పవిత్రవర్తనమునకయి క్రింది 10 హెచ్చరికలను ప్రకటించెను.

1. నీవు తుపాకులను దొంగిలించవద్దు
2. నీవు మరణించుటకు భయపడవద్దు.
3. నీవు ఆడంబరముగా కనుపడవద్దు.
4. నీవు గర్వపడవద్దు.
5. నీవు సోమరిగా నుండవద్దు.
6. నీవు వ్యభిచారముగాని జూదముగాని చేయవద్దు.
7. నీవు పొగ త్రాగవద్దు.
8. నీవు డబ్బు అప్పుతీసికొనవద్దు.
9. నీవు సారాయిత్రాగవద్దు.
10. నీవు అసత్యము పలుకవద్దు.

◆ ◆ ◆

గత సంవత్సరము సయినిక శాసనము అమలులో నుండుటచే ఖైదీ చేయబడిన ఆఫీసులు దొరతనము వారితో రాజీచేసికొన్నందున విడుదలచేయబడిరి,

◆ ◆ ◆

గానీ నగరములో భరతపక్షమునందు...

రు 8,20,000 ఖద్దరు విక్రియమయ్యెను. బొంబాయి నగరమునందే రు 3,45000 వెలపోయినది.

◆ ◆ ◆

లండను నందు వెలింగ్టను డైరీలో మేకల ప్రదర్శనము జరుగును. అందు మహాత్మగాంధిగారు ఆహ్వానింపబడిరి.

◆ ◆ ◆

14 నెలలు చెడని శవము.

తెంగుదూరు క్యాంటోన్మెంటులో ఫాదర్ ప్లైలెట్ అను రోమను క్యాథలిక్ మతబోధకుని శవమును 14 నెలల క్రితము భూస్థాపితము చేయబడెను. వీరి అస్థులను పుదుచేరికి కొనిపోవలయునని, ఆ స్థలమును త్రవ్వగా, కళేబరము చెక్కు చెదరక యుండెను. బ్రతికి యున్న వాని ఎముకలవలె నాతని ఎముకలు మెత్తగా నుండెను. దేహము చెడలేదు వాసన కొట్టలేదు. ఈగలు ముసురుటలేదు. ఇది ఒక అద్భుతముగా నందరును తలచుచున్నారు.

◆ ◆ ◆

లండనులో కింగ్సులే హాలులో కొలంబియా గ్రామఫోను కంపెనీవారు గాంధిగారి ఉపన్యాసమును రికార్డు తీయగోరగా మహాత్ముడు సమ్మతించి 6½ నిముషముల సేపు „భగవంతుడు గలడు" అను విషయమును గూర్చి ఉపన్యసించిరి,

◆ ◆ ◆

ప్రారంభ విద్యాచట్టమునందు గవర్నమెంటువారు కొన్ని నూతన సవరణలు గావింపనున్నారు. ఇందులో నిర్బంధ విద్య గరపు చోట్ల, ఉచిత విద్య గరపవలయునను మరియును చేర్చబడునట.

◆ ◆ ◆

ఈ నెల తే 18 ది ఏలూరులో హిందూ యువజన సంఘ భవనమున డిప్యూటి కలెక్టరు రావు బహాదర్ వి. వెంకటరమణయ్య నాయుడుగారి యాజమాన్యమున రయితు మహాజనసభ జరిగినది. కాంగ్రెసు నాయకులు దండు నారాయణ రాజు, వడ్లపట్ల గంగరాజు, ఉప్పలూరి పట్టాభిరామయ్య, కొమ్మిరెడ్డి ఆంజనేయులు పయిడిపాటి వెంకటనారాయణరు పై సభలో పాల్గొనుటకు కోరిరి. డిప్యూటి కలెక్టరు గారు అనుమతి నొసంగుటకు నిరాకరించిరి. పబ్లికు మీటింగులో మాట్లాడుటకు అందరకు హక్కు గలదు గనుక తమకు అనుజ్ఞ నొసగవలయునని పట్టుబట్టిరి. అధ్యక్షులు సగము భాగము సభ అశాస్త్రీయముగా తీర్మానించి, పై వివరింపబడిన కాంగ్రెసు నాయకుల నరెస్టు చేసిరి. వీరిందరు బెయిలుమీద విడుదల చేయబడిరి.




# స్వతంత్ర రైతు.

శుక్రవారము.

౩౦—౧౦—౩౧.


# తమకే లాభము కదా?

కొందరు స్వార్థపరులు గావించు ఆందోళనము అనవసరమయినను, కానిదైనను, శాస్త్రీయమైనను, అశాస్త్రీయమయినను, జమీందారులు స్వాతంత్ర్యాలాభముకొరకు కొంత కొంత సంస్కారమును బొంద వలసియున్నది. కాన తమ జమీందారీలను ఎక్కువ ద్రవ్యవంతములుగ చేసికొనవలసియుండును. రయితులకు తృప్తి కలిగించవలసియుండును. తమ జమీందారీలు నేడు కేవలము నిర్జనములయి యున్నవని వతికి యుక్తి గానేరదు. లోకజ్ఞానము వారా ప్రదేశములందు స్వల్పముగా నుండు విషయము నిజము. విద్యాగంధము తక్కువే. ఒకవేళ విద్యావ్యాప్తి, విజ్ఞాన ప్రచారము దొరతనమువారి విధియనుకొన్నను, తమ పాలనములోని ప్రజల నున్నత దశకు గొని వచ్చినచో నా గౌరవము తమదే కాగలదు. శ్రీ వెంకటగిరి రాజులు విద్యాదాతలని పేరు వడసిరి. నెల్లూరున నెలకొల్పబడిన కళాశాల పూర్వపు మహారాజులు విద్యాభిమానమును చిరస్థాయి గావించుటకై నెలకొల్పబడిన చిహ్నము కేవలము బాహ్యాటోపములకుం గాక తమ జమీనులను సర్వవిధముల విద్యా నిలయములు గావించుచో, తమకే గౌరవ ప్రదము సౌఖ్యప్రదము గాకపోదు. రయితాంగమునకు పారిశ్రామిక విద్యను గరపుటకు సంస్థానమువారు పాఠశాలలయును అటనట గ్రంథాలయ వ్యాప్తి గావించి, వార్తాపత్రికా పఠనాలయములను నెలకొల్ప వలయును. రయితు తాను స్వతంత్ర వ్యక్తి ననియును, తనకు కేవల కైదిక జీవితమే గాక కొంత పరమార్థమును గలదని తెలుపు గలుగునట్లు చేయ వలయును ద్రవ్యమును దుర్వ్యయము చేయక తమ జమీనులయందు చేతిపనులను ప్రోత్సహింప చేయవచ్చును. మండలాభివృద్ధికి తోడ్పడు యంత్రాగారములను నెలకొల్పి తన్మూలమున తమ రయితులకు వృత్తులను కల్పించుటయేగాక, తాను, ద్రవ్యార్జనము చేయవచ్చును. వెంకటగిరివారి వంటి మహారాజులు నెల్లూరు మండలములోనుండి, నెల్లూరు మండలము వెనుకబడి యున్నదన్న మండలీయులకన్న మండలములోని జమీందారులకు తలవంపుగాదా! గైక్వారుగారు అనతి కాలమున బరోడాదేశమును భరత వర్షమున ఆదర్శప్రాయముగా చేయగల్గిరి. మైసూరు వారును తమ అజ్ఞాత స్థితినుండి వెలువడి, ధార్మిక రాజ్యంగా దర్శనమును లోకమునకు వెదజల్లుచున్నారు. వెంకటగిరివారు నేడు పుటవరించినవారుగారు. పురాతనవంశమువారు. చరిత్రార్హమయిన జీవిత గలవారు. అఖిలభారత వర్షమున పేరు గాంచినవారు. వీరి రాజ్యాంగమున పరిపాలనమున క్రమమార్గమును బట్టినదని పలుక సాహసించుట లోపభూయిష్టమగును. నేటి మహారాజుగారి జనకులు తమ ప్రతిభావిశేషములచే కైంకర్యాంగముచే వారి మన్ననలను బడయగలిరి. స్వల్పకాలమునందే, ఎక్కువ సంస్కరణములను ప్రవేశపెట్టిరి. సేటిపనులను గావించుటకు వలయు ప్రయత్నములు చేయసాగిరి. కాని జమీందారి యొక్క దౌర్భాగ్యవశమున వారి అకాల మరణము తనను హోవ్యమున కంతరాయములను కల్పించెను. నేటిమహారాజాగారు ఇంతవరకు కాలమెల్ల గడిపినట్లు గ తమతండ్రిగారి మార్గమును ద్రొక్కి రైతుల విశ్వాసమును జూరగొన యత్నించుచున్నట్లు కానవచ్చు గానబడుట శుభసూచకము, శ్రీ కుమారరాజాగారు రాజ్యాంగము ప్రవేశించి, అనుభవమును గడించుచున్నారు. విశాలభావములు వారియందు వికసించునంతవరకు నిరుత్సాహమునకు కారణములుగానరావు. రైతులుఆందోళనము గావించుట శుభచిహ్నమని జమీందారులు గ్రహింపవలయును. రైతుల వాంఛలనెరింగి వారిఅభిప్రాయ సిద్ధి గవేల్పుచో, జమీందారీలు సంపన్నమై తులరారి గలవు.